భూపాలపల్లి రూరల్ : పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు

ఏటూరునాగారం : దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వెంకటాపూర్ : రామప్ప ఆలయ ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కృష్ణకాలనీ : జిల్లా కేంద్రంలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో దీపకాంతులు

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు
- భక్తులతో సందడిగా మారిన శివాలయాలు
- సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని ఆలయాల్లో శుక్రవారం ఉదయం నుంచి దీపకాంతులు విరజిమ్మాయి. తెల్లవారు జాము నుచే భక్తులు దేవాలయాలకు తరలివచ్చి ఉసిరి, జమ్మి, మారేడు చెట్ల కింద కార్తీక దీపాలు వెలిగించారు. శివలింగాలకు అభిషేకాలు చేశారు. పలు ఆలయాల్లో సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. రామప్ప దేవాలయంలో రామలింగేశ్వరుడిని అటవీ శాఖ పీసీసీఎఫ్ సునీతా భగవత్, కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ అదనపు సెక్రటరీ జ్ఞానేశ్ భర్తీ, డైరెక్టర్ సాంబాల్ దర్శించుకున్నారు. అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాళేశ్వరంలో జడ్పీ సీఈవో విజయ లక్ష్మి, కాటారం డీఎస్పీ రాంమ్మోహన్‌రెడ్డి తదితరులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు.

గోవిందరావుపేట : పూలతో ఏర్పాటు చేసిన శివలింగం వద్ద దీపాలతో అలంకరణ

టేకుమట్ల : వెలిశాలలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మధ్యాహ్నం 12 గంటలకు అర్చకుడు కృష్ణమూర్తి శర్మ శివ కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. సాయంత్ర 4 గంటలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 300 మంది భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపించుకున్నారు. గణపురం మండలకేంద్రంలోని రెడ్డి గుడి, గణపేశ్వరాలయం కోటగుళ్లకు భక్తులు భారీగా తరలివచ్చారు. అర్చకులు గణపేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం ఆలయంలో ఏర్పాటు చేసిన దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధి మంజూర్‌నగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ ప్రకాశ్ నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాజేడు మండలం ప్రగళ్లపల్లి కాశీఉమారామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలను నదిలో వదిలారు. మల్హార్ మండలం కొయ్యూరులోని నాగులమ్మను దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శివాలయం, సాయిబాబా ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకటాపురం(నూగూరు) మండలంలో భక్తులు గోదావరిలో స్నానాలు చేసి నది ఒడ్డున తులసి గద్దెలను ఏర్పాటు చేసి గౌరమ్మ పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ, పసుపు నదిలో వేసి అరిటి డొప్పలపై దీపాలను వెలిగించి వదిలి పెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని శివాలయంలోని ఉసిరి చెట్టు కింద దీపాలను వెలిగించారు. రేగొండ మండలంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సౌమూహిక సత్యానారాయణ వ్రతాలు నిర్వహించినట్లు ఈవో మహేశ్ తెలిపారు. మహదేవపూర్ మండలం బెగ్లూర్‌లో శుక్రవారం భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఏటూరునాగారం మండలకేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ఆలయం ఆవరణలో జ్వాల తోరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మంటలు వస్తున్న జ్వాల తోరణ నుంచి అర్చకులు, భక్తులు దాటి వెళ్లారు. ఆకాశ దీపం అవిష్కరించిన తర్వాత జ్వాల తోరణం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు రాజ్ కుమార్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగూరి ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

వెంకటాపురం (నూగూరు) : గోదావరి ఒడ్డున పూజలు చేస్తున్న మహిళలు

రేగొండ : కోటంచ ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

మహదేవపూర్ : సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తున్న భక్తులు

కాళేశ్వరం ఆలయంలో ఉసిరి చెట్టు వద్ద పూజలు చేస్తున్న భక్తులు

మత్తు పదార్థాల రవాణాపై ఉక్కుపాదం మోపాలి

- మావోల కదలికలపై నిఘా పెంచాలి : ఎస్పీ శబరీష్

కేసుల రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ శబరీష్

తాడ్వాయి, నవంబర్ 15 : యువత భవిష్యత్‌ను విచ్ఛిన్నం చేస్తున్న మత్తు పదార్థాలు గంజాయి, గుడుంబా రవాణా, తయారీపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ శబరీష్ సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని ఆయుధాలతో పాటు సిబ్బంది నైపుణ్యాలను, కేసుల రిజిస్టర్లను పరిశీలించి వివరాలను ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ తాడ్వాయి మండలం ఇతర జిల్లాల సరిహద్దు అడవులను కలిసి ఉండటంతో మావోయిస్టుల కదలికలపై దృష్టి సారించాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం తనిఖీల్లో పట్టుబడిన వాహనాల వివరాలను తెలుసుకున్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ రవీందర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల సమస్యలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి

గోవిందరావుపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలపై రైతులు ఫిర్యాదు చేస్తే పోలీస్‌శాఖ తరుపున పరిష్కరిస్తామని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎస్సై కమలాకర్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

గణపురంలో ఆచార్య వినోబా భవే వర్ధంతి

గణపురం, నవంబర్ 15: ఆచార్య వినోబా భవే 42వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండలకేంద్రంలో సర్వోదయ మండలి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వోదయ మండలి రాష్ట్ర కార్యదర్శి అకిరెడ్డి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించిన తరువాత భూమిలేని పేదల స్థితిని చూసి చలించిన వినోభా భవే 1951లో భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. మొదట నల్గొండ జిల్లా పోచంపల్లిలో వెధిర రాంచంద్రారెడ్డి అనే భూస్వామి వినోభా భవే పిలుపును అందుకొని 100 ఎకరాలు దళితులకు దానం ఇచ్చారన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని వినోభా భవే 70వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి 44లక్షల ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంచినట్లు చెప్పారు. 15 నవంబర్ 1982న అన్నపానియాలు మాని 86 ఏండ్ల వయసులో మరణించారన్నారు. ప్రపంచంలోనే ఇది మహోన్నతమైన భూదాన ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తడక శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారగాని ఎల్లస్వామి గౌడ్, జిల్లా కోశాధికారి కాంతాల సమ్మిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ అన్వర్ పాషా, గంట కొండల్ రెడ్డి, మూల హరీశ్ పాల్గొన్నారు.

ఆచార్య వినోబా భవే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సర్వోదయ మండలి సభ్యులు

కబ్జాకోరల్లో గాంధీనగర్..!

- ప్రభుత్వ భూమి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్న భూ బకాసురులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

గాంధీనగర్ లోని ప్రభుత్వ భూమి

గణపురం, నవంబర్ 15 : మండలంలోని గాంధీనగర్‌లోని పరకాల-భూపాలపల్లి ప్రధాన జాతీయ రహదారి పక్కన 205,206 సర్వే నంబర్ ప్రభుత్వ భూముల్లో కొందరు భూదందాకు తెరలేపారు. ప్లాట్లుగా హద్దులు పాతి గుంటకు రూ.20లక్షల చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగమంతా రెవెన్యూ అధికారులకు కనపడకపోవడం శోచనీయం. గాంధీనగర్‌లో వివిధ కార్యాలయాలు, ఎడ్యుకేషన్ హబ్, ఇండస్ట్రియల్ పార్క్ తదితర అభివృద్ధి పనులు జరుగుతుండడంతో కబ్జాకోరుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది. గ్రామానికి చెందిన కొందరు ముఠాగా ఏర్పడి ప్రభుత్వ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు పత్రాలను సృష్టించి రియల్ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఏ అధికారి వచ్చినా తాము చూసుకుంటామని కొనుగోలుదారులకు భరోసా కల్పించి అమ్ముకుంటున్నారు. గాంధీనగర్ గ్రామం మొత్తం ప్రభుత్వ భూమి. ఈ భూమిలో ఏ ఒక్కటి కూడా రిజిస్ట్రేషన్ కాదు. కానీ, కొందరు దళారులు దొంగ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు అటువైపు చూడకపోవడంలో ఆంతర్యమేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ముఠా సభ్యులు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ దందా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా సమస్య వస్తే అందరూ ఏకమై దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విలువైన భూములను కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలి

కార్పొరేట్ ప్లానింగ్, ప్రాజెక్ట్ జీఎం మనోహర్


సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేట్ ప్లానింగ్, ప్రాజెక్ట్ జీఎం మనోహర్

భూపాలపల్లి రూరల్, నవంబర్ 15 : బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు అందరూ సమష్టిగా కృషి చేయాలని కార్పొరేట్ ప్లానింగ్, ప్రాజెక్ట్ జీఎం మనోహర్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జీఎం కార్యాలయంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంపెనీ సాధించాల్సిన లక్ష్యం, తదితర అంశాలపై చర్చించడానికి జీఎం రాజేశ్వర్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్య ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, ఓబీ రవాణా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఆయా ఉపరితల, భూగర్భ గనులకు కావాల్సిన యంత్రాలు, యంత్ర సామగ్రి, పనిముట్లు, సదుపాయాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎస్ కవీంద్ర, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, కేటీకే ఓసీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ టీ వెంకటరామరెడ్డి, కేటికే ఓసీ- 3 ప్రాజెక్ట్ ఆఫీసర్ భిక్షమయ్య, ఏజీఎం జ్యోతి, డీజీఎం సివిల్ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


ఏటూరునాగారం : చెక్కు పంపిణీ చేస్తున్న నాయకులు

మంగపేట/ఏటూరునాగారం, నవంబర్ 15 : మంగపేట మండలంలోని నర్సాపురానికి(బోరు) చెందిన సంగోజు రాజేందర్‌కు రూ.28,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావుల రమణ, నాయకులు మూగల రమేశ్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, ముగల రాము, నిమ్మటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డుకు చెందిన గుర్రం కనకయ్య కుటుంబ సభ్యులకు రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం అందజేశారు. బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, మాజీ ఎంపీపీ అంతటి విజయ, నాయకులు అంతటి నాగరాజు, గండపెల్లి నర్సయ్య, కావిరి చిన్నికృష్ణ, వావిలాల రాంబాబు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ములుగురూరల్, నవంబర్ 15 : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి అలివేలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహా సభ గంగారం కమిటీ

మహదేవపూర్ (కాటారం), నవంబర్ 15 : కాటారం డివిజన్ యాదవ సంఘం అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గంగారం గ్రామ యాదవ సంఘం కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జిల్లాల ఓదన్నయాదవ్, అధ్యక్షుడిగా బండి రాజేందర్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా జిల్లాల దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొట్టేకొల్ల శ్రీశైలం యాదవ్, కోశాధికారిగా ఏటెల్లి ఐలయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా మూడెత్తుల గౌరయ్య యాదవ్‌ను ఎన్నిక య్యారు. కార్యక్రమంలో డివిజన్ అడహక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినేని ఐలయ్య యాదవ్, గడవేని దేవేందర్ యాదవ్, ఆత్మకూరు కుమార్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

పోరాట యోధుల కలలను నెరవేర్చాలి

- ఎంపీ బలరాంనాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్
- ఘనంగా జన్ జాతీయ గౌరవ్ దివస్

బిర్సాముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హుస్సేన్‌నాయక్, బలరాంనాయక్, బెల్లయ్యనాయక్, కలెక్టర్, ఐటీడీఏ పీవో

ములుగురూరల్, నవంబర్ 15 : గిరిజనుల సంక్షేమం కోసం పోరాటాలు చేసిన బిర్సా ముండా వంటి పోరాటయోధుల కలలను యువత నెరవేర్చాలని మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. శుక్రవారం జాకారంలోని సమ్మక్క-సారక్క కేంద్రీయ విశ్వవిద్యాలయంలో బిర్సాముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమానికి ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్, కేంద్ర అదనపు కార్యదర్శి జ్ఞానేశ్‌భారతి, కలెక్టర్ టీఎస్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రాతో కలిసి వారు హాజరై మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధికి నిరంతరం పోరాటం చేసి ఆదివాసీల ఆరాధ్య దైవంగా భగవాన్ బిర్సాముండా నిలిచాడన్నారు. హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన గిరిజన యూనివర్సిటీలో కార్యక్రమాన్ని నిర్వహించి నవంబర్ 15ను ఆదివాసీల జన జాతీయ గౌరవదినంగా ప్రకటించినట్లు చెప్పారు. హైదరాబాద్ ట్రైబల్ మ్యూజియం ప్రోగ్రామ్స్ అధికారి శైలజ ఆధ్వర్యంలో కళాకారులు గుస్సాడి, కొమ్ము కోయ, బంజార నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ పెసా జీపీలుగా ఎంపికైన అకినేపల్లి మల్లారం, రాయినిగూడెం గ్రామాలకు అవార్డులను ప్రకటించి సర్పంచ్, కార్యదర్శులకు అందజేశారు. వీరితోపాటు ట్రైబల్ గోండ్ ఆర్ట్‌ను చేతితో వేసి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా గత నెల 29న అవార్డు పొందిన అసిఫాబాద్ జిల్లా రాసిమెట్టకు చెందిన మడవి ఆనందరావును సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రవిచందర్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో వెంకటేశ్, ట్రైబల్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ తుకారామ్, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి

ములుగు రూరల్/వెంకటాపురం(నూగూరు)/మంగపేట/ఏటూరునాగారం/తాడ్వాయి/వాజేడు, నవంబర్15 : భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను పలు ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ములుగు జిల్లా కేంద్రంలో బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ సంఘం నాయకులు మంకిడి రవి, రవికాంత్, నారాయణ, శివరాజ్, అశోక్, కార్తీక్, రామయ్య, నర్సయ్య, నగేశ్, మనోజ్, భరత్, రాము, కిరణ్, హరి కృష్ణ, విఘ్నేశ్, సారయ్య, నరేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటాపురం(నూగూరు) మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఉయిక వంకర్, కోర్స నర్సింహామూర్తి, పూనెం సాయి, ప్రతాప్, సిద్ధబోయిన సర్వేశ్వర్‌రావు, చిరంజీవి, మడకం రవి, గోపి, మహేశ్, భీమయ్య, వెంకటాశ్ పాల్గొన్నారు. మంగపేట మండలంలోని చుంచుపల్లి గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో ఆదివాసీ సేన, వనవాసీ కల్యాణ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు పోలబోయిన ఆదినారాయణ, వనవాసి కల్యాణ పరిషత్ జిల్లా క్రీడా ప్రముఖ్ చౌలం సాయిబాబా, ఝాన్సీ, కుల పెద్దలు కుర్సం నర్సింగరావు, పూసం దేవి, ఎల్లబోయిన మాణిక్యం, పోలబోయిన రజిత, కృష్ణవేణి, గ్రామవిద్యా ప్రముఖ్ ఆచార్య పుణ్యం కృష్ణవేణి, యూత్ బృందం దబ్బగట్ల సంపత్, సోడి చరణ్, బొగ్గుల అఖిల్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పెసా గ్రామ కమిటీ కార్యదర్శి గండపెల్లి సత్యం, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు కొప్పుల సరిత, ఈక మహాలక్ష్మి, జగన్నాథం నాగసాగర్, పులిశె రాధిక, పలక గంగ, ఆర్కె సమ్మయ్య, బిల్ కలెక్టర్ సర్వ వెంకన్న పాల్గొన్నారు. తాడ్వాయి మండలంలోని 18 జీపీ కార్యాలయాల్లో బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని కార్యదర్శుల ఆధ్వర్యంలో పెసా గ్రామసభలు నిర్వహించారు. వాజేడు మండలకేంద్రంలో బిర్సాముండ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం మండల అధ్యక్షుడు మద్ద నరసింహులు, సందీప్, సాయి, గణేశ్, అనిల్ పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షకు సీటింగ్ ప్లాన్ తయారు చేయండి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 15 : జిల్లాలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్- 3 పరీక్ష కోసం సీటింగ్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. పరిసరాల్లో 144సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. తాగునీరు, అత్యవసర వైద్య కేంద్రం వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు సౌలభ్యం కోసం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

13సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ములుగురూరల్, నవంబర్15 : ములుగు జిల్లా కేంద్రంలోని 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా జిల్లాలోని 13సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ డీఈ నాగేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు, పత్తిపల్లి, అబ్బాపూర్, పందికుంట, పస్రా, కర్లపల్లి, నర్సాపూర్, తాడ్వాయి, కాటాపూర్, ఏటూరునాగారం, రాజుపేట, ఏటూరు, అలుబాక, ధర్మవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కృష్ణకాలనీ/ మహదేవపూర్, నవంబర్ 15 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్‌లోని 11 కేవీ ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించనున్నందున జవహర్‌నగర్‌కాలనీ, భూపాలపల్లి మెయిన్‌రోడ్, మైసమ్మకాలనీ, మంజూరునగర్, బీసీ కాలనీ, జీఎంఆర్ వెంచర్, వెంగళరావు వెంచర్, కుందురుపల్లి, మాధవరావుపల్లి ప్రాంతాల్లో నేడు ఉదయం 7:30 నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ విశ్వాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మహదేవపూర్ మండలం సూరారం, పెద్దంపేట సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 9నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సేవాలాల్ సేన పట్టణ అధ్యక్షుడిగా నరేశ్‌నాయక్

కృష్ణకాలనీ, నవంబర్ 15 : సేవాలాల్ సేన భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడిగా పుల్లూరు రామయ్యపల్లికి చెందిన బానోత్ నరేశ్‌నాయక్‌ను జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం నియామకపత్రం అందజేశారు. తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాలు నాయక్, మహిళ జిల్లా అధ్యక్షురాలు ధరావత్ శారదాబాయి, చిట్యాల మండల అధ్యక్షుడు రాజు నాయక్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తూకంలో మోసం చేస్తే క్రిమినల్ కేసులు

చిట్యాల, నవంబర్ 15 : ధాన్యం, పత్తి కొనేటప్పుడు తూకంలో రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ మల్లేశ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి పర్మిషన్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తూ క్వింటాలుకు 10 కిలోలు తక్కువ వచ్చేలా తూకం చేస్తూ పట